**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేదీ.01.01.2026** **సమయం. 18.10 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. రాష్ట్రంలోని నదీ జలాలు, పెండింగ్ ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి, మంత్రులకు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో వివరిస్తున్నారు.
2. సికింద్రాబాద్ లోక్ సభ నియోజక వర్గంలోని వివిధ బస్తీలలో నెలకొన్న సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అధికారులను ఆదేశించారు.
3. రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల నివారణకు కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు.
4. రాష్ట్రంలో చలి తీవ్రత కాస్త తగ్గుముఖం పట్టినట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది.

..........................................................................

**ప్రెజెంటేషన్**

రాష్ట్రంలోని నదీ జలాలు, పెండింగ్ ప్రాజెక్టులపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్ లోని ప్రజా భవన్ లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరాలు వెల్లడిస్తున్నారు. కొద్దిసేపటి క్రితం మొదలైన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ

అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సహా పలువురు మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ఎంపీలు, ఎంఎల్సీలు, ఎంఎల్ఏలు, కార్పొరేషన్ల చైర్మన్లు, ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

......డెస్క్

**బస్తీ సమస్యలు:**

సికింద్రాబాద్ లోక్ సభ నియోజక వర్గంలోని వివిధ బస్తీలలో ప్రజల స్థానిక సమస్యలను కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఈ రోజు అడిగి తెలుసుకున్నారు. హైదరాబాద్ లో వివిధ విభాగాల అధికారులతో కలిసి బస్తివాస్తులతో సమావేశం అయ్యారు. సమస్యలను శాశ్వత ప్రాతిపదికన వెంటనే పరిష్కరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. గాంధీనగర్ లో నూతన కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని కేంద్రమంత్రి బస్తీ వాసులకు హామీ ఇచ్చారు. అవంతి నగర్ లో వీధిదీపాల సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

---MSL

**మాసోత్సవాలు**

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్ ల వద్ద అవసరమైన భద్రత చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. మొదలు అయిన జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ఈ రోజు హైదరాబాద్ లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ... ఈ నెలాఖరు వరకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్టు చెప్పారు. యూనిసెఫ్ సూచనలతో పాఠశాలల్లో ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.

**పొన్నం బైట్ .............**

...జీఎస్

**గవర్నర్ ఓపెన్ హౌస్:**

ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా పలువురు ప్రముఖులు ఈ రోజు లోక్ భవన్ లో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ను కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన

ఓపెన్ హౌస్ కార్యక్రమంలో గవర్నర్ పలు పౌర సంస్థలు, వ్యక్తులు, ప్రముఖులతో శుభాకాంక్షలు పంచుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు, ఉన్నతాధికారులతో పాటు, పలువురు ప్రముఖులు  గవర్నర్ ను కలుసుకున్నవారిలో ఉన్నారు.

---MSL

**బండి**

వచ్చే మున్సిపాలిటీ ఎన్నికల్లో  బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే.. అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా రగుడు వద్ద నిన్న రాత్రి నిర్వహించిన ముఖ్యనాయకుల సమావేశంలో మంత్రి పాల్గొన్నారు.

.........సిరిసిల్ల

**అడ్లూరి**

గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న ధర్మపురి, కాళేశ్వరం, భద్రాచలం ఆలయాలను వచ్చే గోదావరి పుష్కరాల నాటికి సంపూర్ణంగా అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామి వారిని మంత్రి ఈరోజు దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...

**బైట్ – అడ్లూరి**

.......సిరిసిల్ల

కొండా

ఈ యేడాది వరంగల్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తామని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చెప్పారు. నగరంలో వరద సమస్యకు, మురుగు నీటి సమస్యకు  కూడా శాశ్వత పరిష్కారం చూపిస్తామని మంత్రి నూతన

సంవత్సర సందేశంలో పేర్కొన్నారు. హైదరాబాద్ తర్వాత వరంగల్ ను అభివృద్ధి చేయడానికి అన్ని విధాల కృషి చేస్తున్నట్టు పేర్కొన్నారు.

.......వరంగల్

**వివేక్**

ఐటీఐ, ఏఐటీఐల అభివృద్ధి ప్రజాపాలన ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని రాష్ట్ర ఉపాధి, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట్ స్వామి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని అడ్డగూడూరులో ఐటీఐ, ఏఐటీఐ భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రైజింగ్ కార్యక్రమంలో భాగంగా పరిశ్రమలు నెలకొల్పి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న 65 ఐటీఐలను ఆధునీకరించి, కొత్త కేంద్రాలు ఏర్పాటు చేసి మొత్తం 115 ఐటీఐ, ఏఐటీఐ కేంద్రాలను అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు.

.........యాదాద్రి

**YEAR ENDER-SPORTS**

2025 సంవత్సరం భారతదేశం అభివృద్ధిలో పురోగమన అధ్యాయంగా నిలిచింది. ఈ ప్రత్యేక సిరీస్, 'సంస్కరణల సంవత్సరం'లో, 2025 వ సంవత్సరం భారతీయ క్రీడలకు ఎలా నెలపై ఉందో ఒక నివేదికగా అందిస్తున్నాము.

2025వ సంవత్సరం భారతీయ క్రీడలకు ఒక మైలురాయి సంవత్సరంగా ఉద్భవించింది, ఈ సంవత్సరంలో అంతర్జాతీయ పతకాల అపూర్వమైన సేకరణే కాకుండా, అథ్లెటిక్స్ పట్ల దేశం విధానంలో ఒక క్రమబద్ధమైన సమగ్రత స్పష్టమైన విజయం నిర్వచించబడింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో, ప్రభుత్వం - యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖకు రికార్డు స్థాయిలో 3 వేల 700 కోట్ల రూపాయలను కేటాయించింది. 2025లో, కేంద్ర మంత్రివర్గం జాతీయ క్రీడా విధానం (NSP) 2025ను ఆమోదించింది, ఇది భారతదేశాన్ని ప్రపంచ క్రీడా కేంద్రంగా మార్చడానికి ఒక ధృడమైన ప్రణాళికను రూపొందించింది. ఈనాడు క్రీడా రంగంలో

అపరిమిత అవకాశాలు ఉన్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. ప్రభుత్వం ఈ రంగంలో పర్యావరణ వ్యవస్థను సృష్టించింది, తద్వారా పేద కుటుంబాల నుండి కూడా  బాలలు తమ ప్రతిభతో చిన్న వయస్సులోనే క్రీడలలో శిఖరాగ్రానికి చేరుకోగలరని అన్నారు.

**(BYTE-PM MODI)**

...........NSD

**మల్లు**

హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ఎంపీ మల్లు రవి కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్‌కు విజ్ఞప్తిచేశారు. ఆయన ఢిల్లీలో నిన్న కేంద్రమంత్రిని కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాసిన లేఖను అందజేశారు. వర్సిటీలో మౌలిక సదుపాయాల ఆధునీకరణ, ఏఐ, రోబోటిక్స్ వినియోగం, డిజిటల్ వ్యవసాయ ప్రయోగశాలల ఏర్పాటు, 2047 నాటికి మానవ రహిత వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి నిధులు ఇవ్వాలని కోరారు.

........డెస్క్

**పార్కింగ్**

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి పనులు జరుగుతున్న నేపథ్యంలో, స్టేషన్ ఆవరణలోని వాహనాల పార్కింగ్ నిబంధనల్లో మార్పులు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే వెల్లడించింది.

......జీఎస్

**తెలంగాణ పర్యాటకం**

పర్యాటకుల భద్రతే ధ్యేయంగా 'టూరిస్ట్ పోలీస్' అద్భుత  తెలంగాణ పర్యాటక రంగం అంతర్జాతీయ స్థాయిలో అద్భుతమైన ప్రగతిని సాధించిందని పర్యాటక శాఖ ఒక  ప్రకటనలో పేర్కొంది. 2025 సంవత్సరంలో పర్యాటక శాఖ సాధించిన  ప్రగతిని, 2026 లో  సాధించబోయే లక్ష్యాలు, భవిష్యత్ ప్రణాళికలను ఆ శాఖ అధికారులు వెల్లడించారు.  పర్యావరణ, వైద్య, వారసత్వ,  ఆధ్యాత్మిక,  గ్రామీణ, గిరిజన,  సినిమా, వెడ్డింగ్ డెస్టినేషన్, స్పోర్ట్స్ టూరిజంపై దృష్టి

సారించి  "తెలంగాణ టూరిజం పాలసీ 2025-2030" ని అమలులోకి తెచ్చామని, దీని ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 27 ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసినట్లు వివరించారు.

........డెస్క్

**చలి**

తెలంగాణలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు పెరిగి.. చలి తీవ్రత తగ్గిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. రాష్ట వ్యాప్తంగా నాలుగు నుంచి ఐదు డిగ్రీల మేర కనిష్ఠ ఉష్ణోగ్రతలు పెరిగినట్లు తెలిపింది.  రెండు, మూడు రోజులు చలి ప్రభావం తక్కువగా ఉంటుందని వెల్లడించింది.

పీఎన్

**SHUKLA MP-1 01.01.2026**

**YEAR ENDER-SPORTS**

The year 2025 stands as a defining chapter in India’s development journey. It saw policies translate into progress and intent into impact. Today, in this Special Series, ‘Year of Reforms’, we bring to you how the year 2025 was a Watershed Year for Indian Sports. A report:

**(V/C- AMAN in ENG/HIN)**

***The year 2025 emerged as a landmark year for Indian sports, a period defined not just by an unprecedented haul of international medals, but by the tangible success of a systemic overhaul in the nation's approach to athletics. In the financial year 2025-26, government made a record allocation of over three thousand seven hundred crore rupees to the Ministry of Youth Affairs and Sports reflecting its commitment to position sports as a cornerstone of youth empowerment and national aspiration. In 2025, Union Cabinet approved the National Sports Policy (NSP)***

***2025 which laid out a bold roadmap to transform India into a global sporting powerhouse. This reform momentum was further strengthened with the enactment of the National Sports Governance Act, 2025 . Under this act, sports bodies are required to adopt a Safe Sports Policy safeguarding women, minor athletes and other vulnerable persons, alongside a Code of Ethics aligned with international norms. Prime Minister Narendra Modi has said, today opportunities in sports are unlimited. He said, under the government an ecosystem has been created in which even a child from the poorest of poor families can now reach the pinnacle at a young age in sports with their talent.***

***(BYTE-PM MODI)***

*https://x.com/ANI/status/2004074999720579551*

***The year 2025 witnessed record-breaking achievements in sports across various fields and disciplines as athletes delivered significant performances. India scripted history by winning the country's first-ever Squash World Cup title. In cricket, the Indian Women's Cricket Team clinched the ICC Women's World Cup, Indian Men's Cricket Team won ICC Champions Trophy 2025 and the Indian Women's Blind Cricket Team clicnched their first-ever T20 World Cup. In the month of November, India concluded their debut campaign at the World Boxing Cup Finals 2025 with a stunning haul of nine gold medals. India delivered its best-ever performance winning 48 medals and finishing sixth among 45***

***nations at the Asian Youth Games 2025. Indian players including Sheetal Devi, Satwiksairaj Rankireddy, Chirag Shetty, Divya Deshmukh and Neeraj Chopra displayed exceptional performances at the world level in thier respective fields. In 2025, Indian women’s Kho Kho team won the first-ever Kho Kho World Cup, remaining undefeated throughout the tournament.***

***The nations' growing organisational and infrastructural capabilities also reflects in it securing the hosting rights for the 2030 Commonwealth Games, with Ahmedabad as the host city. The year 2025 saw several ground-breaking initiatives for the athletes, reflecting the nation’s commitment to fostering sporting excellence and inspiring future generations. With Rishu Jaiswal, Aman Yadav, Akashvani News, Delhi***

**CB/RISHU/AMAN/0505**